# రావణుని ఓటమి

శ్రీరాముడు రావణవధానంతరము అయోధ్యకు వచ్చి రాజ్యము చేస్తుండగా అగస్త్యాదిమహామునులు రామదర్శనార్థము వచ్చారు. శ్రీరాముడు వారిని ఉచితవిధంగా సత్కరించాడు. అప్పుడు రావణుని పరాక్రమాన్ని గురించి ప్రస్తావన వచ్చి రాముడు అగస్త్యమహామునిని చూచి,

'స్వామీ! రావణుడు క్రూరుడై మానవులను, దేవతలను బాధించు చుండగా అతనిని ఎదిరించి బుద్ధి చెప్పగలిగినవాడు లేకపోయాడా? సందేహము తీర్చండి' అని ప్రార్థించాడు.

అగస్త్యుడు రావణుని ప్రజ్ఞలను గురించి చెప్పసాగాడు:

రావణుడు బ్రహ్మను గురించి ఘోరమైన తపస్సుచేసి మెప్పించి దేవతలచేతగాని, రాక్షసులచేతగాని, పాతాళవాసులచేతగాని మరణము లేకుండులాగున వరము పొందాడు. శివుని మెప్పించి పాశుపతాస్త్రమును పొంది గర్వాంధుడై వీరులైన రాక్షసులను, రాజులను, దేవతలను జయించి భూలోకమంతా తిరుగుతూ ఒకనాడు మహా ప్రతాపశాలియైన కార్తవీర్యార్జునుడు ఏలుచున్న మాహిష్మతీపురాన్ని ప్రవేశించాడు. ఆ రోజుననే కార్తవీర్యార్జునుడు తన భార్యలతో జలక్రీడలాడటానికి నర్మదానదికి పోయి ఉన్నాడు. మంత్రులవల్ల రాజు ఊళ లేడని తెలుసుకుని రావణుడు వింధ్యపర్వతమును చేరి ప్రకృతి సొంపును చూస్తూ నర్మదానదిని చేరాడు.

అక్కడ అడవి అనేకమైన ఫల పుష్పములతో నిండి రమణీయంగా వుంది. రావణుడు పుష్పకవిమానమును దిగి నర్మదలో స్నానముచేసి శివార్చన చేయాలని తలచి మంత్రులను పంపి పుష్పములను తెప్పించుకుని నదిఒడ్డున శివపూజ చేయసాగాడు.

## రామప్రియ

రావణుడు పూజచేస్తున్న స్థలానికి దిగువగా కార్తవీర్యార్జునుడు తన భార్యలతోగూడి జలక్రీడలాడుతూ తన వేయిచేతులతో నర్మదానది ప్రవాహాన్ని అరికట్టి వినోదించసాగాడు. నీరు ఎదురెక్కి గట్లను ముంచుకుని రావణుని పూజాసామగ్రిని తుడిచిపెట్టుకపోయింది. రావణుడు నదీ వైపరీత్యానికి కారణము తెలిసికొనిరండని మంత్రులను పంపాడు. వారు నదివెంట పోయి ప్రవాహాన్ని కార్తవీర్యార్జునుడు అడ్డగించుట చూచి రావణునికి నివేదించారు.

వెంటనే రావణుడు కార్తవీర్యార్జునుడున్న ప్రాంతాన్ని చేరాడు. అక్కడ కాపలాకాస్తున్న అర్జునుని మంత్రులు రావణుని సంకల్పము తెలుసుకుని వారే రావణునితో యుద్ధముచేసి అతనిచేతిలో మరణించారు. ఈసంగతి వేగులవల్ల అర్జునుడు తెలుసుకుని నర్మదనుండి బయటికి వచ్చి కోపించి తనగద తీసికొని రాక్షసులను నుగ్గునూచ చేయసాగాడు. మార్గమధ్యంలో రావణుని అనుచరుడు ప్రహస్తుడనే రాక్షసుడు అడ్డగించగా అర్జునుడు ఐదుపండల మూరల పొడవుగల పెద్దగద గిరగిర త్రిప్పి వేయగా ప్రహస్తుడు మూర్ఛపోయాడు. అది చూచి మిగిలిన రావణుని సైన్యము పారిపోయింది.

అప్పుడు కార్తవీర్యార్జునుడికి రావణుడికి ఘోరమైన యుద్ధము ప్రారంభమయింది. వారిద్దఱు ఒకరితో ఒకరు గదాయుద్ధము చేయసాగారు. అందు అర్జునుడు మహాభారమైన గదతో రావణుని ఎదురురొమ్మున బలముగా కొట్టాడు. కాని రావణుని హృదయము పగులుటకు బదులు గద రెండుముక్కలయింది. రావణుడు ఆ దెబ్బకు తూలి వెనుకకు వెళ్ళి పడ్డాడు. తటాలున అర్జునుడు తన వేయి చేతులతో రావణుని బలవంతముగ బంధించి సింహనాదము చేశాడు. మూర్ఛపోయివున్న ప్రహస్తుడు తెప్పరిల్లి అర్జునుడి చేతులలో చిక్కివున్న రావణుని అవస్థనుచూచి మండిపడుతూ రాక్షససైన్యములను చేర్చుకుని

# రావణుని ఓటమి

నానావిధాయుధములను అర్జునుని మీద విసరసాగారు. కాని అర్జునుడు వాటిని మధ్యలోనే చెల్లాచెదరు చేసి రావణునితో రాజధానిని చేరాడు.

దేవతలు, అర్జునుడు రావణుని గాలిని మూటగట్టినట్లు గట్టాడని తమలో తాము చెప్పుకొనుచుండగా పులస్త్యమహాముని విన్నాడు. పులస్త్యుడు రావణునికి తాత. మనమని యందలి ప్రేమచేత వాయువేగంతో మాహిష్మతీ నగరాన్ని చేరాడు. పాదచారియై వస్తున్న ఋషీంద్రుని చూచి ద్వారపాలకులు అర్జునుని కెరిగించారు. వచ్చినవాడు పులస్త్య మహాముని అని తెలుసుకుని అర్జునుడు ఎదురువచ్చి తోడ్కొనిపోయి అర్ఘ్యపాద్యాదు లిచ్చాడు.

'స్వామీ! ఎంత తపస్సు చేసినా తమ దర్శనముగాదు. అటువంటి మీరు దర్శనమిచ్చి నా జన్మ సఫలము చేశారు. ఈ రాజ్యము, మేము మీవారము. మీరు దయ చేసిన కార్య మేమో ఆనతీయండి' అని వినయంగా పలికాడు.

పులస్త్యుడు కుశలప్రశ్నలు వేసి, అర్జునుని పరాక్రమాన్ని పొగడినాడు.

'సముద్రములు, వాయువు ఎవరికి వెఱచి కదలక మెదలక వుంటాయో అట్టివాడైన రావణుడు నీకు బద్ధుడైనాడు. వాడు నా మనమడు. వాడి కీర్తి నీచే జయింపబడినది. నిన్ను యాచిస్తున్నాను. నా కోర్కె చెల్లించి రావణుని విడిచిపెట్టు' అని కోరాడు.

మునీంద్రుని కోర్కెను శిరసా వహించి, రావణుని విడిచి అగ్ని సాక్షిగా వానితో మైత్రి కల్పించుకున్నాడు. పులస్త్యుడి పుణ్యమా యని, అర్జునుడి చేతిలో చావవలసిన రావణుడు విడుదల పొంది సిగ్గుతో మొగము ముడుచుకుని, తాతను పూజించి లంకకు పోయాడు. ★

# "గారాబం"

(12-వ పేజీ తరువాయి)

వచ్చేశారేం?' అంది. నే నింకా కళ్ళిన చోటే ఉంటాననీ, ఆమె రాత్రి నాతో చెప్పినట్టు అడగవలసిన విషయాలనుగురించి, వ్యవహారాలనుగురించి తర్జనభర్జనలు చేస్తూ, అక్కడ ఉండిపోతానని ఆమె ఊహించుకొంటూ ఉండాలి.

"చిట్టిబాబొచ్చాడా?" అని గర్జించాను.

"ఆ, వా డెక్కడి కెళ్ళాడు?" అని మారు ప్రశ్నించింది.

"ఏడీ?"

"అన్నం తింటున్నాడు."

అమ్మయ్యా—సుదీర్ఘం అయిన నిట్టూర్పు విడిచాను. ఉత్తరీయంపోగా కొయ్యకి తగిలించాను. నూతిదగ్గరి కెళ్ళి, కాళ్ళు కడుక్కొని వస్తూ పెరుగుబువ్వ తింటున్న బాబుని చూచాను. 'ఎంతపని చేశావురా! కొంప తీసేశావు' అనుకొంటూ గదిలో కొచ్చాను. బట్టలుమార్చుకొని వంటింట్లోకి వెళ్ళి పీట మీద చతికిలబడ్డాను.

శ్రీమతి వెండికంచంఉంచి అన్నం వడ్డిస్తోంది. నేను మౌనంగానే ఉన్నాను. అప్పటికే చిట్టిబాబుభోజనం పూర్తి అయింది. వాడు చల్లగా హాలులోకి జారుకున్నాడు.

నేను అన్నం కలుపుతున్నాను. శ్రీమతి నెయ్యి వేస్తూ "అప్పుడే వచ్చేశారేం?" అని ప్రశ్నించింది. నేను మౌనందాల్చాను.

"ఎవరెవ రొచ్చారు? కర్మ ఎవరు చేస్తున్నారు? పోయేటప్పుడు విధాయకులందరూ దగ్గరే ఉన్నారా?" నే నేమీ సమాధానం చెప్పడంలేదు.

"ఎవరెవరి కేమేం చెప్పాలో అన్నీ చెప్పేశారా? ఆయనస్థిరాస్తి, కూతుళ్ళందరికీ సమంగా వాటా వేశారా"?

ప్రత్యుత్తర మియ్యలేదు నేను. శ్రీమతికి కోపమో, విసుగో మరేదో కలిగుండాలి.

"ఏమిటండీ మాట్లాడరు?" స్వరంలో కొంచెం నిర్లక్ష్యం ధ్వనించింది.

"ఏం చెప్పమంటావు? నాకు ప్రొద్దుట్నుంచీ మతి లేదు" అన్నాను.

"అదేమిటి?" ఆశ్చర్యం ప్రకటించింది.


"ఔను. ప్రొద్దుట రైలు కదిలింది మొదలు ఇప్పుడు చిట్టిబాబుని సురక్షితావస్థలో చూచేదాకా నా ప్రాణానికి కుదురుంటే ఒట్టు." అని జరిగిందంతా పూసగ్రుచ్చినట్లు చెప్పాను.

"బా—గా—నే—ఉంది." మూతి ముడిచింది శ్రీమతి.

హాలులో మా సంభాషణంతా వింటున్న చిట్టిబాబు పకాలున నవ్వాడు. ★

## సయాటికా బాధితులారా!

ఇదియే మీకు విముక్తి



సయాటికా సంబంధమగు కాలు నడుము, చేతులయందు భరింపరాని జిల, పోట్లు, నమిలినట్లుండు బాధ ఎందరు డాక్టర్లవల్లకూడా నివారణ పొందని కేసులకు సహితం మా 'సుఖజీవన్' వాడిన 24 గంటలలో గుణమిచ్చి వారము రోజులలో తగ్గిపోవును.

వెల సీసా1కి(వారం రోజులకు) రూ.5/4 పోస్టేజిఅదనం.

ధన్వంతరీ ఆశ్రమం (రిజిష్టర్డు)
అంబాజీపేట, తూ॥ గో॥ జిల్లా.

## దాంపత్య రహస్యములు

ఇది పటములతో 284 పుటలు గలది. వెల రు 2/- కామకళా లేక కొకోకము, పటములతో. వెల రు. 1/-పోస్టుఖర్చు ప్రత్యేకం.
O S. మిత్రా & కో., 26, (BEAT) బీటు పాకొగు పేట, మద్రాసు-1.

## రాజా - పేదా

అనువాదం:
నండూరి రామమోహనరావు
వెల రూ. 2-0-0
ఆంధ్రగ్రంథమాల,
మదరాసు-1.